

కల్యాణం.. కమనీయం

- గంగాపూర్ జాతర ప్రారంభం
- తొలిరోజు వేంకటేశ్వర కల్యాణం
- నేడు రథోత్సవం
- పెద్ద సంఖ్యలో రానున్న భక్తులు

6



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

పునాదుల్లోనే పునరావాసం

- ఓసీపీలో పేలుళ్లకు కూలుతున్న ఇళ్లు
- భయాందోళనలో దుబ్బగూడెం నిర్వాసితులు

7

ఊపందుకున్న పనులు

- అన్ని సౌకర్యాలతో హిందూ శ్మశాన వాటిక
- రూ. 4 కోట్లతో నాలుగు ఎకరాల్లో నిర్మాణం
- ఒకేసారి ఎనిమిది దహన సంస్కారాలకు అవకాశం
- శివరాత్రికి అందుబాటులోకి..



నిర్మాణంలో ఉన్న శివుడి విగ్రహం



శ్మశాన వాటిక నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు (ఫైల్)

మంచిర్యాల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్మించతలపెట్టిన హిందూ శ్మశాన వాటిక పనులు వేగం పుంజుకున్నాయి. గోదావరి సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లో నాలుగెకరాల విస్తీర్ణంలో 14వ ఆర్థికసంఘం నిధులు నాలుగుకోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మాణం చేపట్టగా, గత అక్టోబరు 3న ఎమ్మెల్యే ప్రేం సాగర్‌రావు శంకుస్థాపన చేశారు. శ్మశాన వాటికకు ప్రహరీ, ఇతర నిర్మాణ పనులు జరుగుతుండగా ప్రజల సౌకర్యార్థం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయనున్నారు. శ్మశాన వాటిక నిర్మాణం పూర్తయితే ఇంతకాలం హిందూ ప్రజలు దహన సంస్కారాలకు పడుతున్న బాధలు తీరే అవకాశాలు ఉన్నాయి.

● అద్దెకు ఉండేవారికి ప్రత్యేక వసతి...

వివిధ ప్రాంతాల నుంచి పనుల నిమిత్తం జిల్లా కేంద్రానికివచ్చి, ఇక్కడ అద్దెకు ఉంటున్న స్థానికేతరుల కోసం శ్మశాన వాటికలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కిరాయికి ఉండేవారి కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని యజమానులు ఇంట్లోకి అనుమతించడం లేదు. దహన కార్యక్రమాల అనంతరం 11 రోజుల పాటు జరిగే కర్మలు పూర్తయ్యే వరకు కూడా వారిని యజమానులు ఇళ్లలోకి రానివ్వడం లేదు. దీంతో అంత్యక్రియలు నిర్వహించిన నాటి నుంచి కార్యక్రమాలు ముగిసే వరకు గోదావరి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి సౌకర్యాలు లేనిచోట మహిళలు, పిల్లలతోపాటు ఉండాల్సి వస్తోంది. చలి, ఎండావానల్లో అనేక ఇబ్బందులు పడుతున్నారు.

మిగతా7లో

● వసతులు ఇలా...

హిందూ సాంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలకు అవసరమైన అన్ని వసతులు కల్పించే విధంగా శ్మశాన వాటిక నిర్మాణాన్ని చేపట్టారు. ఒకేసారి ఎనిమిది మృతదేహాలను దహనం చేసే విధంగా ప్లాట్‌ఫాం నిర్మాణం చేపడుతున్నారు. దహన సంస్కారాల సందర్భంగా కుటుంబ సభ్యులు, ఇతర బంధువర్గం వీక్షించేందుకు ప్రత్యేకంగా గ్యాలరీ ఏర్పాటు చేయనున్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా బాత్రూంలు, టాయ్‌లెట్ల నిర్మాణం చేపడు తున్నారు. శ్మశాన వాటిక మధ్యలో గ్రీనరీతో కూడిన పార్క్‌ను నిర్మిస్తున్నారు. దహనసంస్కారాల సమయంలో శివనామస్మరణ కోసం శ్మశాన వాటిక ఆవరణలో 20ఫీట్ల ఎత్తైన శివ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక ప్లాట్ ఫాంను నిర్మిస్తున్నారు. అలాగే వాహనాల పార్కింగ్ కోసం గోదావరి రోడ్డు నుంచి 30మీటర్ల మేర ఏర్పాట్లు చేస్తున్నారు. దహనసంస్కారాల అనంతరం స్నానాలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుండగా, గోదావరి స్నానం చేయాలన్న కుతూహలం ఉన్నవారికి నది సమీపంలోనే ఉండటంతో ఆ అవకాశం కూడా ఉండనుంది.

నవోదయ విద్యాలయాన్ని తరలించవద్దు

- కేంద్ర మంత్రిని కోరిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ



కేంద్ర మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎంపీ వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గం నేరేళ్ల గ్రామానికి కేటాయించిన నవోదయ విద్యాలయాన్ని వేరే చోటకు తరలించవద్దని కోరుతూ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్‌కు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి వినతి పత్రం అందించారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి విన్నవించారు. నవోదయ విద్యాలయం తరలిస్తున్నారని ప్రజలు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారన్నారు. నవోదయ విద్యాలయం ద్వారా అనేక దళిత విద్యాకుసుమాలు విరబూస్తాయని పేర్కొన్నారు. నవోదయ విద్యాలయంకోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించిందని, 30ఎకరాల భూమిని కేంద్రానికి అప్పగించడం జరిగిందన్నారు. తాత్కాలిక భవనంలో తరగతులు ప్రారంభించాలని కోరారు. ప్రస్తుతం నవోదయ విద్యాలయం ఆపివేసినట్లు ప్రచారం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్‌లో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు.

ఎన్టీపీసీలో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని రామగుండం ఎన్టీపీసీలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం పార్లమెంట్ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ఎన్టీపీసీలో ఉద్యోగావకాశాల కోసం స్థానిక యువత ఎంతగానో ఆశతో చూస్తున్నారన్నారు. రామగుండంలో కొత్త విద్యుత్ ప్లాంటులో నష్టపోతున్న వారికి మినహాయింపు వర్తింపజేయకపోవడంవల్ల విద్యుత్ నష్టాలు కలుగతాయన్నారు. పెద్దపల్లి, రామగుండంలోని స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, దీంతో నిరుద్యోగుల సంఖ్య తగ్గుతుందన్నారు. భూములు కోల్పోయిన వారికి సహాయం అందించాలన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.

పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ విడుదల

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగబోయే జడ్పీటీసీ, ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్‌ను మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలోని నోటీసు బోర్డులో ఎంపీడీవో రాజేశ్వర్ ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 21 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఆయన తెలిపారు. వీటిపై అభ్యంతరాలు ఉంటే ఎంపీడీవో కార్యాలయంలో తెలియజేయాలన్నారు.

ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రాబోయే సర్పంచు, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సబావత్ మోతీలాల్ సూచించారు. మంగళవారం సమీకృత కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, జడ్పీసీఈవో గణపతితో కలిసి ఎన్నికల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన అధికారులు ప్రతీ అంశాన్ని నిశితంగా పరిశీలించాలన్నారు. జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి డివిజన్లలో 16 మండలాలు, 2680 వార్డులు, 306 గ్రామపంచాయతీలు, 47 క్లస్టర్లు, 129 ఎంపీటీసీ, 16 జెడ్పీటీసీలుగా ఎన్నికలు జరుగుతాయని, సర్పంచు, ఎంపీటీసీలకు గులాబీరంగు బ్యాలెట్ పేపర్, జడ్పీటీసీకి తెలుపురంగు బ్యాలెట్ పేపర్ వినియోగిస్తామని తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారి ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

తాండూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వ విద్యాలయం జగిత్యాల కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించారు. భూసారం, సాగునీటి సేకరణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. భూమిలో ఏ పోషకాలు ఉన్నాయని మట్టి పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో సుష్మ, ఏఈవోలు శంకర్,వెంకటేష్, ధనలక్ష్మీ, విద్యార్థులు శ్రీధర్, తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

పార్కింగ్‌కు అవకాశం కల్పించాలి

తాండూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఐబీ చౌరస్తాలో గల హైవే అండర్ బ్రిడ్జి వద్ద ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ టీడీపీ మండల ఇన్‌చార్జి దాసరి శ్రీనివాస్ మంగళవారం ఎంపీడీవో శ్రీని వాస్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలను ఎండలో ఉంచడం వల్ల పెట్రోలు ఆవిరై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పనుల నిమిత్తం ఐబీ కేంద్రానికి వస్తుంటారని, వారి బైక్‌లను పార్కింగ్ చేయడానికి స్థలం లేక అండర్ బ్రిడ్జి కింద వాహనాలు పెడుతున్నారన్నారు. కానీ పోలీసులు అండర్ బ్రిడ్జి కింద నిలిపిన వాహనాలకు జరిమానాలు విధిస్తున్నారన్నారు. అండర్ బ్రిడ్జి కింద వాహనాల పార్కింగ్‌కు అవకాశం కల్పించాలని, అలాగే ఐబీ చౌరస్తాలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించాలని కోరారు.

డిజిటల్ క్రాప్ సర్వేకు సహకరించాలి

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ క్రాప్ సర్వేకు రైతులు సహకరించాలని ఏఈవో ముత్యం తిరుపతి కోరారు. మండ లంలోని ఊరు మందమర్రి తిమ్మాపూర్ గ్రామాల్లో డిజిటల్ క్రాప్ సర్వేను ఏఈవో ముత్యం తిరుపతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిజిటల్ క్రాప్ ఎంపిక చేయబడ్డ గ్రామాల్లో సర్వే నంబరు, సబ్ డివిజన్ నంబర్ల వారీగా పంటల సాగు విస్తీర్ణాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. పంట రకం, సాగు తదితర వివరాలను సేకరిస్తున్నామని తెలిపారు. అనంతరం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొం దుపరుస్తామన్నారు. ఈ సర్వే ద్వారా పంటల దిగుబడి ఎంత వస్తుందో అంచనా వేయవచ్చని తెలిపారు. ఇప్పటి వరకు రెండువేల ఎకరాల్లో సర్వేను పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.



వరలక్ష్మి జిన్నింగు మిల్లు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

పత్తి కొనుగోలు చేయాలని ధర్నా

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేట గ్రామంలోని వరలక్ష్మి జిన్నింగు మిల్లు ఎదుట చెన్నూరు-మంచిర్యాల ప్రధాన రహదారిపై మంగళవారం పత్తి రైతులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వారం రోజులుగా పత్తిని కొనుగోలు చేయడం లేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. వెంట వెంటనే పత్తి కొనుగోళ్లు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు ధర్నా చేయడంతో సుమారు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు రైతులను సముదాయించి ధర్నాను విరమింపజేశారు.

పాఠశాల అభివృద్ధికి కృషి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : సరస్వతి శివమందిర్ పాఠశాల అభివృ ద్ధికి కృషి చేస్తామని ప్రముఖ వ్యాపారవేత్త పాత అనితభాస్కర్, పాఠశాల అధ్యక్షుడు సూరం లక్ష్మీనారాయణ, కార్యదర్శి కొడిప్యాక విద్యా సాగర్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు అనితభాస్కర్ రెండు ల్యాప్‌టాప్‌లను అందజేశారు. పాఠశాల కార్యదర్శి కొడిపాక విద్యాసాగర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, భవన నిర్మించడానికి సహకరించాలని కోరారు.

సిరామిక్స్ పరిశ్రమ సందర్శన

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల డిగ్రీ కామర్స్ విద్యార్థులు కామర్స్ విభాగ అధిపతి మేడ తిరుపతి ఆధ్వర్యంలో మందమర్రిలోని అందుగులపేటలోగల సాయినందిని సిరామిక్స్ పరిశ్రమను సందర్శించారు. సిరామిక్స్‌లో తయారయ్యే వస్తువులు, ఉత్పత్తులు, అమ్మకాలు దిగుబడులపై తెలుసుకున్నట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రేష్మ, కామర్స్ లెక్చరర్ మహ్మద్ రఫీ, అధ్యాపకులు పాల్గొన్నారు.



శునకాలను పట్టి వ్యాన్‌లో తరలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

శునకాలను బంధించిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

లక్షెట్టిపేట, ఫిబ్రవరీ 11(ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు అధికారులు స్పందించి లక్షెట్టి పేట మున్సిపాలిటీలోని శునకాలను మంగళవారం పట్టేశారు. ఈనెల 5వ తేదీన 'అటు కుక్కలు ఇటు కోతులు' అనే శీర్షికన 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో వచ్చిన కథనానికి అధికార యంత్రాంగం స్పంచించి పట్టణంలోని పలు వార్డుల్లో సంచరిస్తున్న ఊర కుక్కలను సిబ్బంది చేపట్టించి వ్యాన్‌లో దూర ప్రాంతాలకు తరలించారు. కొద్దినెలలుగా విచ్చలవిడిగా సంచరిస్తున్న శునకాలతో పట్టణ ప్రజలు నానా అవస్థలు పడ్డారు. 'ఆంధ్ర జ్యోతి' కథనంతో శునకాల నుంచి వి ముక్తి కలిగిందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

'పది'లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ రెడ్డి



టీసాట్ చానల్ ద్వారా సందేశాన్ని వింటున్న విద్యార్థులు

నస్పూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : రాబోయే పదోతరగతి పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త వరంగల్ సంచాలకులు సత్యనారాయణరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలోని మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నస్పూర్‌లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌జేడీ సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడానికి అమలు చేస్తున్న ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. కార్యక్రమాల అమలుకు అందిస్తున్న నిధులు నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని సూచించారు. యుడైస్ ప్లేస్‌లో పాఠశాలలో వసతుల వివరాలను నమోదు చేయాలని, పీజీఐలో జిల్లా, రాష్ట్ర ర్యాంక్‌లను మెరుగుపర్చడం కోసం చొరవ చూపాలన్నారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ఆర్‌జేడీ సూచించారు. మార్చిలో జరిగే పదోతరగతి పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు ప్రణాళికను రూపొందించుకుని వందశాతం ఫలితాలు సాధించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి జిల్లా విద్యాధికారి లలిత, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, జిల్లా సమగ్ర శిక్ష కో ఆర్డినేటర్లు చౌదరి యశోద, శ్రీనివాస్, సత్యనారాయణ మూర్తి, ఏఎస్‌సీ రాజ్‌కుమార్, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దు..

పదోతరగతి విద్యార్థులు ఒత్తిడికి లోనుకావద్దని, శ్రద్ధతో చదివి పరీక్షలు రాసి మంచిఫలితాలు సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితారానా సూచించారు. విదార్థులకు ప్రేరణ కల్పించడానికి నస్పూర్ పట్టణం తీగల్ పహాడ్ జిల్లా పరిషత్ పాఠశాల మంగళవారం టీసాట్ చానల్ ద్వారా సందేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, ఆత్మవిశ్వాసంతో ముం దుకు వెళ్లాలని సూచించారు. అంతకు ముందు పాఠశాలను విద్యాశాఖ వరంగల్ ప్రాంతీయ సంయుక్తసంచాలకులు సత్యనారాయణరెడ్డి సందర్శించారు. విద్యార్థులతో మాట్లా డారు. మంచిగా చదివితే బంగారుభవిష్యత్ ఉంటుందని, ఉన్నతస్థాయికి ఎదిగే అవకాశం ఏర్పడుతుందని సత్యనారాయణ రెడ్డి సూచించారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యుడు రామన్న, ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): చెన్నూరులోని 33/11కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో బుధవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటవరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటు చేసినట్లు విద్యుత్‌ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు, భీమారం, కోటపల్లి, జైపూర్ మండలాల పరిధిలోని వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు.

మెరుగైన విద్యుత్ సరఫరా చేస్తాం

గర్మిళ్ల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ డిమాండ్ పెరుగుతుండ డంతో ఇందుకు అనుగుణంగా మెరుగైన విద్యుత్ అందిస్తామని మంచిర్యాల సర్కిల్ విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10న 15,998 మెగావాట్ల గరిష్ట డిమాండ్ నమోదైందని తెలిపారు. 196 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశామని, 119 ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంచామని, సబ్‌స్టేషన్లలో ఐదు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు ఇంటర్ లింక్‌లైన్ ద్వారా విద్యుత్ సరఫరా చేసేందుకు రెండు ఇంటర్‌లింకింగ్ లైన్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు.

గూడెంలో వైభవంగా నవగ్రహా, పంచసూక్త హోమం



గూడెంలో నవగ్రహ హోమం, పంచసూక్త హోమములు నిర్వహిస్తున్న అర్చకులు

దండేపల్లి, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): దండెపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం వైభవంగా నవగ్రహహోమము, పంచసూక్త హోమ యజ్ఞం నిర్వహించారు. ముందుగా ఆలయ ముఖ్యఅర్చకులు గోవర్ధన రఘస్వామి, అర్చకులు సంపత్‌స్వామి, వేద పండితులు అభిరామచార్యులు, దుద్దిళ్ళ నారయణశర్మలు వేదమంత్రోచ్చరణల మధ్య స్వామికి స్థాపిత దేవతహోమయజ్ఞాలు, బలిహారణము, నిత్యహోమం, మూలమంత్ర పుష్పాలతో పాటు ప్రత్యేకపూజ కార్యక్రమాలను నిర్వ హించారు. భక్తులు కుటుంబ సమేతంగా సత్య దేవునికి ప్రత్యేక పూజలతో మొక్కలు చెల్లించుకు న్నారు. దేవాలయంలో నిరంతరం సప్తహ భజన కార్యక్రమం కొనసాగుతంది.

● నేడు మాఘశుద్ధ పౌర్ణమి జాతర

గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో బుధవారం మాఘ శుద్ధ పౌర్ణమి జాతర సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి ముస్తాబు చేశారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను వైష్ణవ సంప్రదాయ ప్రకారం వేద పండితులు, ఆలయ అర్చకుల మధ్య వేడుకలు కొనసాగుతున్నాయి. పౌర్ణమి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పౌర్ణమి రోజున ఆలయంలో స్వామివారికి నిత్యహోమము, జయాది హోమం, శాంతి హోమం, పూర్ణాహుతి, బలిహరణము, స్వామివారి సేవ ఉత్సవ వేడుకలతో పాటు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

'పది'లో వంద శాతం
ఉత్తీర్ణతే లక్ష్యం
ఎంఈవో సీహెచ్ శ్రీనివాస్



ఆంధ్రజ్యోతి: పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎంఈవో : పదో తరగతి విద్యార్థులను పక్కా ప్రణాళికతో చదివిస్తున్నాం. వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: వార్షిక పరీక్షలకు విద్యార్థులను ఎలా సన్నద్ధం చేస్తున్నారు?

ఎంఈవో : ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. ఆయా పాఠ్యాంశాలపై సాయంత్రం పరీక్షలు నిర్వహిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: వెనకబడిన విద్యార్థుల కోసం ఎలాంటి ప్రణాళికలు చేపడుతున్నారు?

ఎంఈవో : వెనకబడిన విద్యార్థులను గుర్తించి ఏ అంశాల్లో వారు ఇబ్బందులు పడుతున్నారో తెలుసుకుంటున్నాం. అలాంటి వారికి వాటిని అర్థమయ్యేలా వివరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: గత ఏడాది తక్కువ ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎంఈవో : గత ఏడాది తక్కువ ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులకు తగిన సూచనలు చేశాం. తరుచూ పర్యవేక్షించడం ద్వారా తగిన ఫలితాలు రాబడుతాం.

- దహెగాం, (ఆంధ్రజ్యోతి)

కల్యాణం.. కమనీయం



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

- గంగాపూర్ జాతర ప్రారంభం
- తొలిరోజు వేంకటేశ్వర కల్యాణం
- నేడు రథోత్సవం
- పెద్ద సంఖ్యలో రానున్న భక్తులు



కల్యాణానికి హాజరైన భక్తులు

రెబ్బెన, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని గంగాపూర్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మంగళవారం నుంచి గంగాపూర్ జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.మంగళవారం బాలాజీ వేంకటేశ్వరస్వామి, అలివేలు మంగ పద్మావతి అమ్మవార్ల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ ముందు భాగంలో ఉన్న గంగాపూర్ వాగులో ఏర్పాటు చేసిన స్వామి కల్యాణం తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. వేద పండితుల మంత్రోచ్చరణలతో, భాజభజంత్రీలతో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గర్భ గుడి నుంచి కల్యాణ మండపానికి తీసుకొచ్చారు.

టీటీడీ నుంచి పట్టువస్త్రాలు..

తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన పట్టువస్త్రాలు, తలంబ్రాలను స్వయంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏఎస్పీ చిత్తరంజన్, బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్‌ల దంపతులు కల్యాణ మండపానికి తీసుకువచ్చారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య భక్తజన సందోహం మధ్య కల్యాణం నిర్వహించారు. గంగాపూర్ జాతరలో భాగంగా మాఘ శుద్ధ పౌర్ణమి నాడు శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో తిరుమల తిరుపతిలోని వేంకటేశ్వర స్వామి ఇక్కడికి వచ్చి భక్తుల కోర్కెలు తీరుస్తారని ప్రజల విశ్వాసం. దీంతో బుధవారం జాతరకు పెద్దఎత్తున భక్తులు వచ్చే అవకాశం ఉంది. సాయంత్రం 6.15 గంటలకు గంగాపూర్ వాగులో రథోత్సవ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.



పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏఎస్పీ చిత్తరంజన్

స్వామివారిని కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఏఎస్పీ చిత్తరంజన్, జీఎం శ్రీనివాస్, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు విశ్వ ప్రసాద్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జి అజ్మీర శ్యామ్‌నాయక్, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎంపీడీవో శంకరమ్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేశ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పల్లె ప్రకాష్‌రావు, సింగిల్ విండో చైర్మన్ సంజీవ్‌కుమార్, దర్శించుకున్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సర్వేనంబర్ 170లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. అక్రమంగా నిర్మాణం చేపట్టేందుకు ఇటుకలు, ఇతర సామగ్రి నిల్వలు ఉంచగా వాటిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్కడ ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు ఉంటామని తహసీల్దార్ జోత్న్స చెప్పారు.

ఉచ్చులో చిక్కుకొని ఆవు మృతి
- నలుగురిపై కేసు నమోదు

నెన్నెల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఇనుప తీగలతో ఉచ్చు అమర్చి. ఆవును హతమార్చిన నలుగురిపై మగళవారం కేసు నమోదు చేసినట్టు ఎస్సై ప్రసాద్ తెలిపారు. కుశ్నపల్లి గ్రామాకి చెందిన దుర్గం అశోక్, జాడి నానయ్య, చంద్రపెల్లి లాంచయ్య, దుర్గం శేఖర్ సమీప అడవిలో వన్యప్రాణుల వేటకోసం ఉచ్చులు అమర్చారని చెప్పారు. అటువైపు మేతకు వెళ్లిన చాపిడి బక్కయ్యకు చెందిన ఆవు ఉచ్చులో చిక్కుకొని మృతి చెందిందని పేర్కొన్నారు. బాధిత రైతు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

యువతి అదృశ్యం

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం ఏసీసీకి చెందిన బూడిద సుమలత కుమార్తె అదృశ్యమైనట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కుమార్తె తరచు ఫోన్‌లో మాట్లాడుతుందని మందలించినందుకు ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మందమర్రి మండలం ఊరు మందమర్రికి చెందిన భైరినేని శివకుమార్, మలేష్, కూన కిష్టయ్యలపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బాధితులు ఇసుక అన్‌లోడ్ చేయడానికి వెళ్తుండగా పాత కక్షలను మనసులో పెట్టుకొని వారిని అడ్డగించి పులిమడుగుకు చెందిన శ్రీనివాస్, తిరుపతి, బానోత్ సంతోష్, బానోత్ అజయ్‌లతో పాటు మరికొందరు బండ రాళ్లతో, కర్రలతో దాడికి పాల్పడ్డారని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

విద్యుత్ తీగలు తగిలి రైతు మృతి
తీగలు అమర్చిన రైతు ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన



రాజయ్య ఇంటి ఎదుట ఆందోళన చేస్తున్న కుటుంబీకులు (ఇన్‌సెట్‌లో మల్లయ్య మృతదేహం)

కాసిపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కోనూరులో రైతు తన పంట రక్షణ కోసం అమర్చిన విద్యుత్ తీగలకు తగిలి ఇదే గ్రామానికి చెందిన రైతు అంకతి మల్లయ్య (65) మంగళవారం మృతిచెందాడు. దీంతో ఆగ్రహించిన కుటుంబీకులు మృతదేహంతో విద్యుత్ తీగలు అమర్చిన అంకతి రాజయ్య ఇంటి ఎదుట ఆందోళన చేపట్టారు. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోనూరులో అన్నదమ్ముల కొడుకులైన అంకతి రాజయ్య, అంకతి మల్లయ్య పక్కపక్క ఇళ్లలో ఉంటున్నారు. రాజయ్య ఇంటి పెరటిలో కూరగాయలు, ఆకుకూరలు సాగు చేస్తున్నాడు. పశువులు, అడవి పందుల బారినుంచి రక్షించుకునేందుకు తన ఇంటి నుంచి పెరటి చుట్టూ విద్యుత్ తీగలు అమర్చాడు. అంకతి మల్లయ్యకు చెందిన గేదె సోమవారం రాత్రి అయినా ఇంటికి రాకపోవడంతో గేదెను వెతుక్కుంటూ పెరటి వైపు వెళ్లాడు. అప్పటికే విద్యుత్ తీగలకు తగలిన గేదె మృతి చెందింది. ఇది గమనించని మల్లయ్య పెరటి వైపునకు వెళ్లగా విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. ఇంటి యాజమాని మృతి చెందడంతో కుటుంబీకులు మంగళవారం రాజయ్య ఇంటి ఎదుట మృతదేహంతో ఆందోళన చేపట్టారు. సంఘటన స్థలానికి చేరుకున్న మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి, దేవాపూర్ ఎస్‌ఐ అంజనేయులు కుటుంబీకులతో మాట్లాడి ఆందోళన విరమింపజేశారు. మృతుడు మల్లయ్య కొడుకు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు దేవాపూర్ ఎస్‌ఐ అంజనేయులు తెలిపారు.

● మృతుడి కుటుంబానికి రూ. 6 లక్షల నష్టపరిహారం

మృతదేహంతో ఆందోళన చేపట్టగా గ్రామ పెద్దలు ఇరు కుటుంబాలకు నచ్చజెప్పారు. మృతిచెందిన కుటుంబానికి ఆరు లక్షల నష్టపరిహారం ఇచ్చేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని పెద్దలు భరోసా కల్పించారు. దీంతో ఆందోళన విరమించారు.

వాటర్ ట్యాంకర్‌ను ఢీకొట్టిన లారీ
డ్రైవర్ మృతి, మరొకరి పరిస్థితి విషమం



నుజ్జునుజ్జయిన లారీ ముందు భాగం

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రాష్ట్రీయ రహదారి మేడారం పులి మడుగు వార్గ మధ్యంలోని రహదారిపై మంగళవారం వాటర్ ట్యాంకర్‌ను లారీ ఢీకొన్న సంఘటనలో లారీ డ్రైవర్ కనకయ్య(46) అక్కడికక్కడే మృతిచెందాడు. బెల్లంపల్లి నుంచి మంచిర్యాల వైపు వెళ్తున్న లారీ రహదారి డివైడర్‌లోని మొక్కలకు నీరు పడుతున్న వాటర్ ట్యాంకర్‌ను అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. లారీ ముందు భాగం నుజ్జునుజ్జు కాగా లారీ డ్రైవర్ కనకయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. నీరు పడుతున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదంతో వాహనాలు పెద్దసంఖ్యలో నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. వాహనాల రాకపోకలను పునరుదరించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మృతుడు కనకయ్య గోదావరిఖని బసంత్‌నగర్ చెందినవాడని తెలిసిం దన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కట్నం కోసం వేధించిన కానిస్టేబుల్‌పై కేసు

నెన్నెల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రామగుండంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ కానిస్టేబుల్ కామెర తిరుపతిపై మంగళవారం వరకట్న వేధింపుల కేసు నమోదు చేసినట్టు నెన్నెల ఎస్సై ప్రసాద్ తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు తిరుపతితో పాటు మరో ముగ్గురు కుటుంబ సభ్యులపై సైతం ఎఫ్‌ఐఆర్ నమోదు చేసినట్టు చెప్పారు. ఎస్సై చెప్పిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుశ్నపల్లి గ్రామానికి చెందిన తిరుపతి, నెన్నెలకు చెందిన కవిత ఐదేళ్ల పాటు ప్రేమించుకున్నారు. 2023 నవంబరు 17న కుటుంబసభ్యుల సమక్షంలో బెల్లంపల్లి శివాలయంలో పెళ్లి చేసుకున్నారు. వివాహ సందర్భంగా తిరుపతికి రూ. 5 లక్షలు కట్నంగా ఇచ్చారు. తిరుపతికి ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం రావడంతో ట్రైనింగ్‌కు వెళ్లిపోయాడు. శిక్షణ పూర్తి చేసుకొని వచ్చి విధుల్లో చేరాక భార్య కవితను తీసుకెళ్లడం లేదు. భర్త తిరుపతితో పాటు కుటుంబ సభ్యులు కట్నం తేవాలని వేధిస్తున్నారని, కట్నం ఇవ్వక పోతే విడాకులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నరని కవిత ఫిర్యాదులో పేర్కొన్నది. ఈ మేరకు భర్త తిరుపతితో పాటు అత్తామామలు, పార్వతి, ధర్మయ్య, బావ రవీందర్‌పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై వివరించారు.

తేనెటీగల దాడిలో ఫీల్డ్ అసిస్టెంట్‌కు గాయాలు

నెన్నెల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మన్నెగూడెం ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ లగ్గామ చంద్రయ్య తేనెటీగల దాడిలో మంగళవారం గాయాలపాలయ్యాడు. గ్రామశివారులో జరుగుతున్న పనులు పర్యవేక్షించి తిరిగి ఇంటికి వస్తుండగా ఒక్కసారిగా తేనెటీగలు దాడి చేశాయి. గమనించిన గ్రామస్థులు నెన్నెల పీహెచ్‌సీకి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108 అంబులెన్స్‌లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి ఆసుపత్రికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా కేంద్రం హాజీపూర్ మండలం ముల్కల్లకు చెందిన జెట్టి శ్రీనివాస్‌కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలైనట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జెట్టి శ్రీనివాస్ ఈ నెల 9న మంచిర్యాల నుంచి చున్నంబట్టివాడకు వెళ్తుండగా వంద ఫీట్ల రోడ్డు మలుపు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. అతనిని స్థానికులు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. జెట్టి శ్రీనివాస్ తండ్రి ఐలయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు టీఎస్ 22ఎ 5516 నడుపుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

మంచిర్యాల క్రైం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం ఒడ్డెర కాలనీకి చెందిన భాగ్యరేఖ(35) అనే వివాహిత మంగళవారం ఇంటి పైకప్పుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై వినీత తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. ఒడ్డెర కాలనీకి చెందిన మనుబోతుల సురేష్‌తో భాగ్యరేఖకు పది సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. కొద్దిరోజుల క్రితం సురేష్ లక్షా 50 వేల రూపాయలు అప్పు చేశాడని, ఇరువరికి మనస్పర్ధలతో తరచు గొడవలు అయ్యేవి. సోమవారం సురేష్ తన సోదరి ఇంటికి వెళ్లగా భాగ్యరేఖ ఒడ్డెర కాలనీకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. చిన్న కుమారుడు వెంకటేష్ చూసి 108కు కాల్ చేయగా అప్పటికే భాగ్యరేఖ మరణించినట్లు నిర్ధారించారు. మృతురాలు భాగ్యరేఖ తల్లి గంట లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కుష్ఠు వ్యాధిపై అవగాహన

తాండూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, జ్యోతిబాపూలే బాలుర ఉన్నత పాఠశాలలో కుష్ఠు వ్యాధి నివారణ, పొగాకు వినియోగం వల్ల కలిగే నష్టాలు, మానసిక ఒత్తిడిపై డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధాకర్‌నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్మంపైన స్పర్శలేని మచ్చలు ఉన్న, చెవుల మీద, ముఖంపైన కణిణలు ఉన్నా, పాదాలు, చేతులపై బొబ్బలు వస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రుల్లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఝాన్సీ రాణి, డీఎంపీవో రాఘవయ్య, సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, సూపర్ వైజర్ శ్రీనివాస్, లక్ష్మణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రం పనులను నిలిపివేయాలని ధర్నా

కన్నెపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొల్లగట్టు శివారులో గల సర్వే నెంబరు 73లో ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను ఆపాలని కోరుతూ బాధితులు గొల్లగట్టుకు చెందిన నెండుగురి మల్లేష్, నెండుగురి బాపు, నెండుగురి రాజన్నలు మంగళవారం భూమిలో ధర్నా చేపట్టారు. వారు మాట్లాడుతూ ఈ భూమికి సంబంధించిన తమ వద్ద పాత పట్టాలు ఉన్నాయని తెలిపారు. భూమి సమస్య కోర్టులో ఉందని కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ సైతం ఉందన్నారు. కోర్టులో కేసు ఉండగా ఆసుపత్రి నిర్మాణం ఎలా చేపడతారని ప్రశ్నించారు. మాకు న్యాయం చేయాలని, తమ భూమిలో నిర్మాణం చేపట్టవద్దని కోరారు. విషయం తెలుసుకున్న కన్నెపల్లి ఎస్‌ఐ గంగారాం ధర్నా వద్దకు చేరుకుని వారితో మాట్లాడారు. న్యాయం కోసం రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించడంతో ధర్నా విరమించారు.



ధర్నా చేస్తున్న బాధితులు

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ● ఏసీపీ కార్యాలయం ఎదుట కుటుంబీకులు, గ్రామస్థుల నిరసన



ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కుటుంబీకులు, గ్రామస్థులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలోని ఓ బార్‌లో ఈ నెల 7న తాండూర్ మండలానికి చెందిన బండారి వంశీపై అకారణంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కుటుంబీకు లు, గ్రామసులు ఏసీపీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లి సాగర్, రత్నం సోమయ్య, మామిడి అన్నమయ్య, ఫాసిల్ అనే వ్యక్తు లు వంశీని బీరు సీసాలు,కత్తులతో కడుపులో, తలపై విచక్షణ రహితంగా దాడి చేశారన్నారు. ఈ విషయం పై ఫిర్యాదు చేస్తే టౌన్ పోలీసులు నామమాత్రపు కేసులు నమోదు చేసి దాడి చేసిన వ్యక్తులకు స్టేషన్ బెయిల్ ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం వంశీ ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడని, దాడి చేసిన వ్యక్తులపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠినంగా శిక్షించాని కోరారు. లేకుంటే పోలీస్ కమిషనరేట్ ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఏసీపీకి వినతిపత్రం అందించారు. విచారణ చేపట్టి న్యాయం చేస్తానని ఏసీపీ హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

- రౌడీషీట్ నమోదు చేస్తాం

బెల్లంపల్లిలోని బార్‌లో తాండూర్ మండలానికి చెందిన వంశీ అనే వ్యక్తిపై దాడికి పాల్పడిన వారి పై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని ఏసీపీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

సింగరేణి సమాచారం

'ఏకపక్షంగా వ్యవహరిస్తున్న సీహెచ్‌పీ డీజీఎం'

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ సీహెచ్‌పీ ఇన్‌చార్జి డీజీఎం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఏఐటీ యూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా అన్నారు. స్థానికంగా మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇన్‌చార్జి డీజీఎం నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని, మైన్స్, సేఫ్టీ కమిటీ సమావేశాలను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. ఆయన నిర్ణయాలతో కార్మికులపై పని ఒత్తిడి పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

రెబ్బెన, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికుల సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నామని ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, వైస్‌ప్రసిడెంట్ బయ్య మొగిలి అన్నారు. గోలేటి సీహెచ్‌పీని మంగళవారం వారు సందర్శించారు. అనంతరం కార్మికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మట్లాడారు. పెండింగ్ సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడామని చెప్పారు. అనంతరం మెకానికల్ ఫోర్‌మన్ రాజేష్, సీనియర్ మజ్దూర్ సారయ్యతో పాటు పలువురు యూనియన్‌లో చేరగా వారికి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీహెచ్‌పీ పిట్ కార్యదర్శి రామయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, జనరల్ షిఫ్ట్ ఇన్‌చార్జి ఆదం, సురేష్ కోరి, రాజయ్య, శ్రీనివాస్, శ్రీపాల్, కుమారస్వామి యాదవ్, కంబాల రాయిలింగు, అమర్‌సింగ్ పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమంలో ముందుండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఓ టు జీఎం సత్యనారాయణ

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సంక్షేమంలో ముందుండాలని శ్రీరాంపూర్ ఏరియా ఎస్‌ఓ టు జీఎం సత్యనారాయణ అన్నారు. ఆయన అధ్యక్షతన ఏరియాలోని సంక్షేమాధికారులు, పర్సనల్ అసిస్టెంట్లు, క్లర్కులతో మంగళవారం ఆయన జీఎం కార్యాలయంలో సమావేశమయ్యారు. ప్రతి సంక్షేమాధికారి తన బాధ్యతను ఖచ్చితంగా నిర్వర్తించాలన్నారు. ఏరియాలో ఉద్యోగ విరమణ పొందిన, మెడికల్ ఇన్‌వ్యాలిడేన్ అయిన ఉదోగులకు సంబంధించిన అన్ని సెటిల్మెంట్లు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డీజీఎం(పర్సనల్) అరవిందరావు మాట్లాడుతూ, ఆదాయపు పన్ను తప్పుగా ఫైల్ చేసిన వారు శ్రీరాంపూర్ ఏరియాలో ఆరుగురు ఉన్నారని, ఇప్పటివరకు ఆదాయపు పన్ను ఫైలింగ్ చేయని వారు 48 మంది ఉన్నారని, పాన్, ఆధార్ అనుసంధానం చేసుకోని వారు 155 మంది ఉన్నారని తెలిపారు. వీరంతా ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తు పూర్తి చేసుకొని అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్ రాజేష్, సీనియర్ పీఓ కాంతారావు, అకౌంట్స్ ఆఫీసర్ పద్మ, అన్ని గనుల సంక్షేమాధికారులు, ఆఫీస్ సూపరింటెండెంట్లు, క్లర్కులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్లకు సన్మానం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన ఎల్‌వి సూర్యనారాయణ(ఆపరేషన్స్), కొప్పుల వెంకటేశ్వర్లు(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్)లను ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్‌లు మంగళవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సన్మానించారు. పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతూ సింగరేణి సంస్థ మనుగడకు, కార్మికుల సంక్షేమానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

'ఏఐటీయూసీ నాయకుల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం'

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 11(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ నాయకుల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, కార్యదర్శి అంబాల శ్రీనివాస్ అన్నారు. శ్రీరాంపూర్‌లోని యూనియన్ కార్యాలయంలో వారు మాట్లాడారు. ఇందారం 1ఏ గనిపై నిర్వహించిన స మావేశంలో ఏఐటీయూసీ నాయకులు తప్పుడు విమర్శలు చేశారన్నారు. తమ యూనియన్ పక్షాన డబ్బులు తీసుకొని డిప్యూటేషన్లు, ట్రాన్స్‌ఫర్లు చేస్తున్నామనడం సరికా దన్నారు. ఈ విషయంలో తాము బహిరంగ చర్చకు సిద్ధమని చెప్పారు. ఏఐటీయూసీ నాయకుల మాదిరిగా తాము అక్రమాలకు పాల్పడలేదని, చందాల పేరిట ఒక్కో కార్మికుడి నుంచి 1100ల రూపాయలు వసూలు చేయలేదని అన్నారు. తమపై చేసిన ఆరోపణలకు బహిరంగ చర్చకు సిద్ధమని చెఅప్పరు. అక్రమాలను నిరూపించలేక పోతే తమ యూనియన్‌పై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు తమ యూనియన్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికి రైతు భరోసా

శ్రీకాంత్, వ్యవసాయాధికారి, లక్షెట్టిపేట



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంత మందికి రైతు భరోసా అందింది..?

ఏవో: ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింది కొత్తూర్ గ్రామాన్ని ఎంపిక చేసింది. ఆగ్రామంలోని రైతు లందరికి దాదాపుగా రైతు బరోసా అందింది. సుమారు 663 మంది రైతులకు 1046 ఎకరాల వ్యవసాయ భూమికి 62 లక్షల 79 వేల రూ పాయలు వారి వారి ఖాతాలో రైతు బరోసా డబ్బులు జమచేసాము.

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం రైతు బరోసాకు ఎంపికైంది ఎందరు. ఎన్ని ఎకరాల భూమి...?

ఏవో: మొత్తం మండలంలో 14 వే లకు పైచిలుకు రైతులు రైతు బరోసా పథకానికి అర్హులు అయ్యారు. సుమా రు 23వేల మూడు వందల ఎకరాల సాగు భూమికి రైతు బరోసా అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: మన మండలం లో ఎం తమంది రైతులకు ప్రభుత్వం రుణమా ఫీ చేసింది...?

ఏవో: 5,462మంది రైతులకు సుమా రు 37కోట్ల రూపాయల రుణమాఫీ అ య్యింది. రేషన్‌కార్డు ఉన్న లేకున్న కు టుంబంలో రెండు లక్షల లోపు రుణం తీసుకున్న రైతులందరికి రుణమాఫీ అయ్యింది.

ఆంధ్రజ్యోతి: యాసంగి పంటకు వ చ్చే రోగాల నుంచి పంటలను ఎలా కాపాడుకోవాలి..?

ఏవో: ఎక్కువగా కాండం తొలుచు పురుగు సోకుతుంది. అగ్గి తెగులు సోకే ప్రమాదం కూడా ఉంటుంది. కాండం తొలుచు పురుగు పడితే కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 50ఎస్‌పీని ఎకరాకు లీటరు నీటిలో 2గ్రాములు కలిపి పిచికారి చేయాలి. అగ్గితెగులు నివారణకు ట్రైసెక్లోజోన్ ఎకరాకు లీటరు నీటిలో 0.6ఎంఎల్ కలిపి పంటకు పిచికారి చేయాలి.

-లక్షెట్టిపేట,ఆంధ్రజ్యోతి



పునాదుల్లోనే పునరావాసం

- ఏళ్ల తరబడి కొనసాగుతున్న నిర్మాణ పనులు
- ఓసీపీలో పేలుతున్న బత్తి దెబ్బలకు కూలుతున్న ఇళ్లు
- భయాందోళనలో దుబ్బగూడెం నిర్వాసితులు
- పట్టించుకోని అధికారులు

కాసిపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కళ్యాణి ఖని మెగా ఉపరితల గనిలో ముంపునకు గురవు తున్న దుబ్బగూడెం పునరావాస కాలనీ పునాదు ల్లోనే కొట్టుమిట్టాడుతోంది. అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపంతో పట్టించుకునే నాథుడు లేక ఏళ్ల తరబడి నిర్మాణ పనులు నిర్లక్ష్యానికి గురవుతు న్నాయి. కళ్యాణిఖని మెగా ఓసీపీలో పేల్చే బత్తి దెబ్బలకు దుబ్బగూడెంలోని ఇళ్లు నేలకూలుతున్నా యి. గ్రామాల్లోని ప్రజలు భయాందోళనల మధ్య కాలం వెళ్లదీస్తున్నారు. సానిక నిర్వాసితులు మంద మర్రి సింగరేణి జీఎం కార్యాలయం, బెల్లంపల్లి ఆర్డీ వో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆందో ళనకు సిద్ధమవుతున్నారు.

ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నత్తనడకన నిర్మాణ పనులు

మందమర్రి డివిజన్ పరిధిలో సింగరేణి యాజ మాన్యం 2016లో మెగా ఉపరితల గని ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం అందజేసింది. కానీ ముంపునకు గురవుతున్న దుబ్బగూడాన్ని మాత్రం నిర్లక్ష్యం చేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని అనుసరించి నిర్వాసితులు కోల్పోయిన జీవన విధానాన్ని ఉపాధి అవకాశాలను అంచనా వేసి ప్రభుత్వం ఎస్సీలకు రూ. 7.75 లక్షలు, బీసీ, ఓసీలకు రూ. 7.25 లక్షలు నష్టపరిహారం అందించారు.

అలాగే పెద్దనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 310 నిర్వాసిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 240 గజాల ఇంటి స్థలం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. కానీ ఏళ్లు గడిచినా నేటికీ అమలు కాలే దు. కూలుతున్న ఇళ్లలోనే భయాందోళనల మధ్య నిర్వాసితులు కాలం వెళ్లదీస్తున్నారు. 2016లో ప్రారంభమైన ఓసీ పనులతో పాటే కాలనీలో భవన నిర్మాణ పనులను చేపడతామని హామీ ఇచ్చారు. ఓసీ పనులతో పాటు ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నిర్మాణ పనులను చేపడతామని హామీ ఇచ్చారు. కానీ అధికారులు పట్టించుకోవ డం లేదు. దీంతో దుబ్బగూడెంలో కూలు తున్న ఇళ్లను వదిలిన బాధితులు అద్దె ఇళ్లలో అరకొర వసతులతో అవస్థలు పడుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు స్పందించి లబ్దిదారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు.

ఆందోళనలకు సిద్ధమవుతున్న నిర్వాసితులు

2016లో కేకే ఓసీపీ ప్రారంభమైంది. దీంతో దుబ్బగూడెం నిర్వాసితులకు 2021 లోగా ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఏళ్లు గడుస్తున్నా అధికారుల నుంచి స్పష్టత రాకపోవడం తో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. ఇటీ వల బెల్లంపల్లి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందించడంతో ఆర్‌అండ్‌ఆర్ కాలనీని ఆర్డీ వో, సింగరేణి జీఎంలు సందర్శించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కానీ పనుల్లో ఎలాంటి పురోగతి లేకపోవడంతో నిర్వాసిత కుటుం బాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కాలనీలో ఇప్పటి వరకు కరెంటు, నీటి సౌకర్యం లేకపోవ డంతో ఇంటి స్థలాల పంపిణీలో తీవ్ర జాప్యం జ రుగుతోంది. నెల రోజుల్లోగా అధికారులు స్పందిం చకపోతే ఆర్డీవో, జీఎం కార్యాలయాల ఎదుట ఆం దోళన చేస్తామని నిర్వాసితులు హెచ్చరిస్తున్నారు.



దుబ్బగూడెంలో కూలిన ఇల్లు

ఇళ్ల స్థలాలు కేటాయించాలి

గోనెల శ్రీనివాస్, నిర్వాసితుడు, దుబ్బగూడెం

కేకే ఓసీపీ పనులు దుబ్బగూడెం గ్రామం సమీపంలోకి వచ్చాయి. ఓసీపీలో పేల్చే బత్తి దెబ్బలకు ఇళ్లు కూలిపోతున్నాయి. అందులో నుంచి వచ్చే దుమ్ము ధూళికి అందరు రోగాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. చిన్నపిల్లలు రక్తహీనతతో బాధ పడుతున్నారు. పెద్దలు టీబీ, శ్వాసకోశ వ్యాధులతో ఆసుపత్రు ల పాలవుతున్నారు. వచ్చిన డబ్బులు ఆసుపత్రులకే ఖర్చవుతున్నాయి. అధికారులు స్పందించి పునరావాస కాలనీలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే ఇంటి నిర్మాణాలు చేపట్టుకుంటాం.



గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం

దేవేందర్, సింగరేణి జీఎం, మందమర్రి

దుబ్బగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మౌలిక వసతుల నిర్మాణ పనుల్లో గుత్తేదారు నిర్లక్ష్యం చేయడంతో కొంత ఆలస్యం జరుగుతుంది. రోడ్లు, డ్రైనేజీ, గుడి, బడి , వాటర్ ట్యాంక్, పార్కు నిర్మాణ పనులను చేపడుతున్నాం. నిర్మాణంలో జరుగుతున్న ఆలస్యానికి గుత్తేదారుపై చర్యలు తీసుకుంటాం. నిర్మాణ పనుల్లో వేగం పెంచి పనులను పూర్తి చేస్తాం

2 నెలల్లో ఇళ్ల స్థలాలు అందిస్తాం

హరికృష్ణ, బెల్లంపల్లి ఆర్డీవో

దుబ్బగూడెం పునరావాస కాలనీలో మౌలిక వసతుల ఏర్పాటు పనులను వేగవంతం చేశాం. కరెంటు, బోర్‌వెల్స్ పనులను చేపడుతున్నాం. ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నాం. త్వరగా పనులను పూర్తిచేస్తాం. లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు అందజేస్తాం.



ఊపందుకున్న పనులు

(5వ పేజీ తరువాయి)

కిరాయిదారుల అవస్థలను దృష్టిలో పెట్టుకుని శ్మశాన వాటిక నిర్మాణంలో వారికి ప్రత్యేక వసతులు కల్పిస్తున్నారు. వారికోసం ప్రత్యేకంగా గదుల నిర్మాణం చేపడుతున్నారు. ఆ గదుల్లో కార్యక్రమాలు పూర్తయ్యే వరకు ఉండేలా అవసరమైన మౌలిక వసతులు కూడా కల్పిస్తున్నారు. హిందూ మతస్థులు దహన సంస్కారాలు, కర్మకాండల కోసం దశాబ్దాలుగా పడుతున్న ఇబ్బందులు నూతనంగా నిర్మించబోయే స్మశాన వాటికతో తొలగిపోనున్నాయి.

- **శివరాత్రికి అందుబాటులోకి...**

మహా ప్రస్థానం పేరుతో నిర్మిస్తున్న శ్మశానవాటిక నిర్మాణ పనులు శివరాత్రికి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. మహాప్రస్థానం నిర్మాణ పనులు పూర్తిచేసి, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఇప్పటికే ప్రకటించారు. శ్మశాన వాటిక నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎమ్మెల్యే నిర్మాణ పనులు పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్టర్‌పై తీవ్ర ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. దశాబ్దాల కాలంగా శ్మశానవాటిక లేక జిల్లా కేంద్రంలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో శ్మశాన వాటిక కోసం చందాలు వసూలు చేసినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబర్చడంతో ఎట్టకేలకు శ్మశాన వాటిక నిర్మాణ కల నెరవేరుతుండగా, త్వరలో ప్రారంభానికి సంబంధిత అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

విశ్వశాంతి మహాయాగ ఏర్పాట్లు ముమ్మరం

నస్పూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్ పట్టణంలో ఈ నెల 15 నుంచి మార్చి 2వ తేది వరకు విశ్వశాంతి కోసం శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీకృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించే 86వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం పూజల నిర్వహణకు ఏర్పాట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 15వ తేదీ నుంచి వైష్ణవ అయుతచండీ అతిరుద్ర సీతారామ సామ్రాజ్య పట్టాభిషేకాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ప్రస్తుతం యాగశాలల ఏర్పాట్ల పనులు కొనసాగుతున్నాయి.

అప్రమత్తంతోనే వ్యాధులకు అడ్డుకట్ట

దండేపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చునని దండేపల్లి మండల వైద్యధికారి డాక్టర్ సతీష్ అన్నారు. మంగళవారం దండేపల్లి పీహెచ్‌సీ పరిధిలోని నంబాలలో ఇంటింటికి వెళ్లి జర్వంపై సర్వే చేపట్టి జర్వం పీడితులకు డెంగ్యూ, మల్లేరియా వైద్య పరీక్షలు చేపట్టారు. కార్యక్రమంలో వైద్యాధికారులు సాగరిక రాజిరెడ్డి, సిహెచ్‌వో పోసని, వైద్య సిబ్బంది సంతోష్‌కుమార్, రమణ, కృష్ణవేణి, పద్మ, గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవలాల్ ఉత్సవాలు

దండేపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడిపల్లి లో బంజార సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సేవలాల్ ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా సేవలాల్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హోమంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాయకులు గడ్డం త్రిమూర్తి, నూర తిరుపతి, గడ్డం రాంచందర్, ముంజంపల్లి సత్యం, బంజార సంఘం నాయకులు భూక్య రాములు, మల్లేష్, ఇస్లావత్ శంకర్‌నాయక్, అజ్మీర రవి, కృపాకర్, పరశురామ్, బంజార కులస్థులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో పనుల నిర్వహణ

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం మిషన్ భగీరథ పైపులైన్‌ల లీకేజీలకు మరమ్మతులు పనులను చేపట్టారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పైపులైన్ల మరమ్మతులు చేపడుతున్నామని ఎంపీవో అజ్మత్ ఆలీ తెలిపారు. అలాగే పారిశుధ్య పనులు, మురికి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టినట్లు తెలిపారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో దామోదర్‌రావు

నస్పూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): నస్పూర్ పట్టణం సీసీసీ విద్యా నగర్‌లోని రెయిన్ బో ప్లే స్కూల్‌లో మంగళవారం వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ అంశాలపై ఇతర పాఠ్యాంశాల వైజ్ఞా నిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో దామోదర్‌రావు బహుమతు లు అం దించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రజనీ, కరస్పాండెం ట్ అమన్‌ప్రసాద్, తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్గీకరణకు మద్దతు ఇస్తాం

చెన్నూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు తాము మద్దతు ఇస్తామని నేతకాని మహర్ సంఘం నాయకులు అన్నారు. మంగళవారం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. నేతకాని కులస్తులు రాష్ట్రంలో 15 లక్షల నుంచి 16 లక్షల వరకు జనాభా కలిగి ఉంటే కేవలం 1లక్షా30 వేల జనాభా ఉన్నట్లు నివేదిక సమర్పించడం ఎంత వరకు సమంజసమన్నారు. ప్రభుత్వం మళ్లీ రీసర్వే నిర్వహించి సరైన నివేదిక తయారు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో తమకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రాంటెంకి పోచం, నాయకులు జనగామ తిరుపతి, రావుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన గ్యారంటీలను అమలు చేయండి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని టీడీపీ పట్టణాధ్యక్షుడు వాసాల సంపత్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆసరా పింఛన్ రూ. 4 వేలు, మహిళ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నిరుద్యోగ భృతి, రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క హామీని అమలు చేయడం లేదన్నా రు. సమావేశంలో పట్టణాధ్యక్షురాలు జయ, జూపాక సంధ్య, శ్రీను, హబీబ్, భాగ్యలక్ష్మీ, మంజుల, అహల్య, రాజేశ్వరి, పుష్ప,అరుణ పాల్గొన్నారు.

మున్సిపల్ మాజీ చైర్మన్‌కు ఘన నివాళి

గర్మిళ్ల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల మున్సిపాలిటీ మొద టి చైర్మన్ ముత్తినేని అర్జున్‌రావు వర్ధంతిని మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపా లిటీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్ పాల్గొన్నారు.

నర నారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవం

జన్నారం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కలమడుగులో నర నారాయణస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. కుంకుమార్చన పూజలు నిర్వహించారు. బుధవారం గీతా హవనం, అన్న ప్రసాద వితరణ, గురువారం రథ మహోత్సవం కార్యక్రమా లు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ స్వదేశ్‌కుమార్ తెలిపారు. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు స్వగ్రామం కలమడుగు కావడంతో ఆయన హాజరై వాలీబాల్ పోటీలను ప్రారంభిం చారు. కార్యక్రమంలో మండల నాయకులు బొంతల మల్లేష్, విష్ణు, రంగయ్య, భూమన్న, గ్రామ పెద్దలు కిషన్‌గౌడ్, పూజారులు పాల్గొన్నారు.

కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేయాలి

- మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు

లక్షెట్టిపేట, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తుచేయాలని మంచిర్యా ల మాజీ ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యక ర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్‌రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపే ధ్యేయంగా నాయకులు పనిచేయాలన్నా రు. ఏడాది తిరగకముందే కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యం చెందిందని, ఆరు గ్యారెంటీల అమలు చేయడంలో విఫలం అయ్యారన్నారు. వచ్చే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీనే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతీ కార్యకర్త గ్రామాల్లో తిరుగు తూ కేసీఆర్ చేసిన అభివృద్ధిని, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తెలుపుతూ ప్రచారం చేయాలన్నారు. ప్రతీ కార్యకర్తకు అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మండల అధ్యక్షుడు పాదం శ్రీనివా స్, చుంచు చిన్నయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ నలుమాసు కాంతయ్య, మాజీ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్‌గౌడ్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నడిపల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నడిపల్లి విజిత్‌రావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చాతరాజు రాజన్న, బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు అంకతి గంగాధర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దివాకర్‌రావు

గర్మిళ్ల (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల లోని ఎల్ఐసీ కాలనీలో మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు హాజీపూర్ మండల బీఆర్ ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులపై ఎన్ని అక్రమ కేసులు పెట్టిన భయపడేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నడిపెల్లి విజిత్‌కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధి కోసమే 'ఏటీసీ'

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): యువతకు స్వయం ఉపాధి కల్పించడం కోసమే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్(ఏటీసీ) ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలను ఆనుకుని నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ పనులను పరిశీలించారు. పనుల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఐటీఐ చదువుతున్న విద్యార్థులకు శిక్షణ పొందడంతో ఆయా పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు పొందే అవకాశాలుంటాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపా ల్ దేవానంద్, మంచిర్యాల కన్వీనర్ రమేష్, ట్రైనింగ్ ఆఫీసర్ సునీల్, సతీష్‌కుమార్, శ్రీకాంత్, శ్రావణ్‌కుమార్, తిరుపతి, సాహిబ్ పాల్గొన్నారు.

ఏసీపీ ప్రత్యేక పూజలు

కోటపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పారుపెల్లి గ్రామంలోని కాలభైరవ స్వామికి బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. భైరవ స్వామిని దర్శించుకుని అభిషేకం, అర్చన నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానికులు ఏసీపీకి స్వాగతం పలికారు.

ఢిల్లీలో ఎల్ఐసీ ఏజెంట్ల ధర్నా

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): బీమా ప్రీమియంపై జీఎస్టీని రద్దు చేయాలని ఢిల్లీలోని పార్ల మెంట్ ఎదుట జరిగిన మహాధర్నాలో మంచిర్యాల ఎల్ఐసీ ఏజెంట్లు పాల్గొన్నా రు. ఎల్ఐసీ ఏజెంట్ల ప్రయోజనాల రక్షణ కోసం చర్యలు చేపట్టాలని నినాదా లు చేశారు. రాజబాబరెడ్డి, తిరుపతి, మహే ష్, లక్ష్మీనా రాయణ, తిరుపతయ్య, స్వామి, వేణు, విల్సన్, రాజు పాల్గొన్నారు.

నేడు సామూహిక సత్యనారాయణ వ్రతాలు

గర్మిళ్ల, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల గోదా వరి తీరంలోని గౌతమేశ్వరాలయం ప్రాంగణంలో బుధ వారం సామూహిక సత్యనా రాయణ వ్రతాలను నిర్వహి స్తామని వాసవీ క్లబ్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపా రు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

స్థలం కేటాయించాలి

లక్షెట్టిపేట రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మాపూర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ ఆల్‌ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు మంగళవారం జీపీ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. గ్రామం లోని కుదురుపాక మల్లయ్య, మాలెం కృపాకర్ ఇంటి ఎదుట ఉన్న స్థలంలో ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వాల ని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమం లో ఎస్సీ ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి పెరుగు తిరుపతి, నాయకులు మాలెం సుభాష్, అభిలాష్, రాకేష్, కిరణ్, చంద్రశేఖ ర్, శ్రీనాథ్, తిరుపతి, రాజన్న, మనోహర్, భూమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో 33 నామినేషన్ల తిరస్కరణ

- పట్టభద్రుల స్థానంలో 32
- ఉపాధ్యాయ స్థానంలో ఒకటి

కరీంనగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాల నామినేషన్ల పరిశీలన ముగిసింది. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టభద్రుల నియోజకవర్గంలో వంద మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 32 మంది నామినేషన్లను వివిధ కారణాలతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తిరస్కరించారు. సరైన ఫార్మాట్‌లో ఉన్న 68 మంది అభ్యర్థుల నామినేషన్లను ఆమోదించారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 17 మంది నామినేషన్లను దాఖలు చేయగా ఒకరి నామినేషన్ తిరస్కరణకు గురి అయింది. మిగిలిన 16 మంది నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మా ట్లాడుతూ అభ్యర్థులు నామినేషన్లను సమర్పిం చిన సందర్భంలో ఏమైనా లోపాలుంటే గుర్తించి అభ్యర్థు లకు షార్ట్ మెమోలు ఇచ్చి సరిచేసు కునేందుకు అవకాశం కల్పించామని తెలిపారు.

వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి

- ఎస్ఐ తహసినొద్దీన్

దండేపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ తహసినొద్దీన్ సూచించారు. దండేపల్లి పోలీసు స్టేషన్‌లో మంగళవారం విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చట్టాన్ని ఉల్లంఘించి ప్ర జలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత, విద్యార్థులు గంజాయిలాంటి మత్తు పదార్థాలతో జీవితం నాశనం అవుతుందని వాటికి దూరంగా ఉండాలన్నారు. రాత్రి వేళల్లో ఎవరు అనవసరంగా బయట తిరగవద్దన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. తల్లిదండ్రులు, మహిళలు, యువతులతో ఎవరైన అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ప్రతీ గ్రామంలో ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు గ్రామస్థులు తమవంతు సహాయ సహకారాలను అందించాలని కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మండల వ్యాపారస్థులు, అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న ఎస్ఐ

సమ్మక్క జాతరకు ఏర్పాట్లు పూర్తి

కోటపల్లి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మల్లంపేట, రాపన్‌పల్లి గ్రామాల్లో బుధవారం నుంచి రెండురోజుల పాటు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు స్థానికులు ఏర్పాట్లు పూర్తిచేశారు. మల్లంపే టలో జాతర నిర్వహకులు రాజక్క, చిలకమారి సమ్మక్క, బోర్కుటి బిక్కయ్య జాతర ప్రాంగణంలో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. చలువ పందిళ్లు, భక్తులకు నీటి సౌకర్యం కల్పించామన్నారు. బుధవారం సమ్మక్క, గురువారం సారలమ్మ రాకతో పాటు అమ్మవార్లకు బోనాలు సమర్పించవచ్చని వారు తెలి పారు. భక్తులు హాజరై జాతరను విజయవంతం చేయాలని కోరారు.

చెన్నూరు(ఆంధ్రజ్యోతి): మండలంలోని సుబ్బరాంపల్లిలో సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహించనున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను ముస్తాబు చేసి పరిసరాలను పరిశుభ్రం చేశారు. మూడు రోజుల పాటు జరిగే జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.



మల్లంపేటలో సమ్మక్క, సారక్క, గద్దెలు

ముఖ్యమంత్రిని కలిసిన నేతకాని మహర్ సంఘం నాయకులు



ముఖ్యమంత్రితో నేతకాని మహర్ సంఘం నాయకులు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని మంగళవారం హైద్రాబాద్‌లో నేతకాని మహర్ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చునార్కర్ రాంబాబు నేతకానిల సమస్యలను సీఎంకు విన్నవించారు. వర్గీకరణలో తమసామాజిక వర్గానికి మేలు చేయాలని., ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. దీనిపై సీఎం సానుకూలం గా స్పందించారని తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేత

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆధార్ సర్వర్ డౌన్ ఉండడం వల్ల సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపి వేస్తున్నామని జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్వర్ డౌన్ కారణంగా పత్తి కొనుగోలు సమయంలో పత్తి రైతుకు ఆధార్ ప్రామాణీకరణ కావడంలేదని పేర్కొన్నారు. రైతులు గమనించి పత్తిని సీసీఐ కొనుగోలు కేంద్రాలైన జిన్నింగ్ మిల్లులకు తీసుకు రావద్దని సూచించారు. అధార్ సర్వర్ పునరుద్దరణ అయిన తర్వాత ఎప్పుడు కొనుగోళ్లు చేపడుతామనేది తెలియజేస్తామని తెలిపారు. రైతులు గమనించి సహకరిం చాలని కోరారు.

గ్రామాల్లో స్థానిక ఎన్నికల సందడి

జైనూర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సమయా త్తమవుతుండడంతో మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. ఇటీవల ఓటర్ల నమూ. జాబిత విడుదల చేయడంతో ఎన్నికలు తొందరలోనే వస్తాయనే భావనంతో ఆశావహులు పోటీకి సిద్ధపడుతున్నారు. తమకు అనుకూలంగా ఉన్న వర్గాలను కలుస్తూ ఎన్నికల బరిలో దిగుతామని, గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

చెత్తాచెదారం తొలగించాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని మసీద్‌ల వద్ద చెత్తాచెదారం తొలగించాలని మంగళవారం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు భుజంగరావుకు వినతి పత్రం సమర్పించారు. గురువారం నిర్వహించే కార్యక్రమం సందర్భంగా కబ్రస్థాన్‌లలో ఉన్న చెత్త పిచ్చి మొక్కలను తొలగించి విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అ సంఘం నాయకులు తారీక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీ ఎస్) పాలకవర్గ గడువు 14వ తేదీతో ముగియనుంది. పాలకవర్గం పదవీ కాలానికి ఆరు నెలల ముందే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావల్సి ఉంది. కానీ ఇంత వరకు రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ నుంచి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదు. దీంతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే విషయంపై ప్రజల్లో చర్చలు మొదలయ్యాయి.

ప్రత్యేక పాలనా..? పొడిగింపా?

- 14వ తేదీతో సహకార సంఘాల పాలకవర్గాల పదవీ కాలం గడువు పూర్తి
- జిల్లాలో 12 సొసైటీలు.. మరో మూడింటికి ప్రతిపాదనలు
- ఎన్నికల ప్రక్రియ చేపట్టని ప్రభుత్వం
- పంచాయతీ, పరిషత్ ఎన్నికల తర్వాతే ఉండే అవకాశం

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీకాలం ఈనెల 14వ తేదీతో ముగియనుంది. పీఏసీఎస్‌లు ప్రత్యేకాధికారి పాలనలోకి వెళ్లనున్నాయి. ఏడాది క్రితం గ్రామ పంచాయతీ పాలక వర్గాల పదవీ కాలం, ఆరు నెలల క్రితం మండల, జిల్లా పరిషత్ పాలకవర్గాల పదవీ కాలం ముగిసినా ప్రభుత్వం ఎన్నికలను నిర్వ హించ లేదు. తాజాగా వారం రోజుల క్రితం మున్సి పాలిటీల పదవీ కాలం ముగియగా, వీటన్నింటికీ ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. ఈ నెల 14వ తేదీ వరకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పదవీ కాలం ముగియనున్నది. ఈ సంఘాలకు ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదు. ఓటర్ల జాబితాల ప్రక్రియ ఇప్పటి వరకు మొదలు కాలేదు. మరో ఆరు మాసాలకు గానీ ఎన్నికలు జరిగే పరిస్థితి కనబడడం లేదు. మరోవైపు కొత్తగా సంఘాల్లో రైతులకు సభ్యత్వం తీసుకోవడానికి అవకాశం కల్పిం చారు. జిల్లాలో ప్రస్తుతం 12 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు ఉన్నాయి. ఇటీవల మరో మూడింటికి ప్రతిపాదనలు పంపారు. వీటిలో పెంచికలపేట, చింతలమానేపల్లి, లింగాపూర్ మండలాలు ఉన్నాయి.

రైతుకు అండగా..

జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు సాగు పరంగా అవసరమైన ఎరువులు, విత్తనాలు, పంట రుణాలను క్షేత్ర స్థాయిలో అందజేస్తూ వారికి అండగా నిలుస్తున్నాయి. పలు సొసైటీల ద్వారా ధాన్యం కొనుగోళ్లను సైతం చేపడుతున్నారు. పీఏసీఎస్‌లకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం 2020 ఫిబ్రవరి 14న ఎన్నికలను నిర్వహించింది. ఫిబ్రవరి 25న డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్, వైస్ చైర్మన్ల పదవులకు ఎన్నికలు నిర్వహించారు. పలువురు డైరెక్టర్లను సైతం ఎన్నుకున్నారు. ఈ పాలక వర్గాల గడువు ఈనెల 14తో పూర్తవు తుంది. సాధారణంగా సొసైటీల కాలపరిమితి ముగియడానికి ఆరు నెలల ముందుగానే ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతుంది. ప్రస్తుతం వీటి నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కూడా కనిపించడంలేదు. దీంతో ప్రత్యేకాధికారుల పాలన అనివార్యంగా మారింది. దీంతో పాలక వర్గాలు తమ పదవీ కాలాన్ని పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉమ్మడి జిల్లాలోని చైర్మన్లు, వైస్ చైర్మన్లు ఆదిలాబాద్ పట్టణంలో సమావేశమై పదవీ కాలాన్ని పొడిగించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని తీర్మానం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పాలక వర్గాల గడువును పొడిగిస్తుందా లేక ప్రత్యేక అధికారుల పాలనకే ఆసక్తి చూపుతుందా అన్న విషయం ప్రజలు. నాయకుల్లో చర్చనీయాంశమైంది.

గడువు పొడిగించాలి..



\- అలీబీన్ అహ్మద్, పీఏసీఎస్ చైర్మన్, ఆసిఫాబాద్

పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడిగించాలి. పాలకవ ర్గాల పదవీకాలంలో ఈనెల 14తో ముగియనుంది. ఇప్పటికిప్పుడు సహకార సంఘాల ఎన్నికలు నిర్వహిం చడం సాధ్యం కాదు. పీఏసీఎస్‌లకు ప్రత్యేక అధికారు లను నియమిస్తే రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతారు. ప్రభుత్వం పాలకవర్గాల పదవీ కాలాన్ని పొడగించాలి.

ప్రభుత్వం నుంచి స్పష్టత లేదు..

\- రాథోడ్ బిక్కు, జిల్లా సహకార అధికారి



పీఏసీఎస్‌లలో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తుందా లేక పాలక వర్గాల గడువు పొడిగిస్తుందా అన్న విషయంపై స్పష్టత లేదు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటాం.

అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్టు

\- ఎస్పీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసరావు

సిర్పూరు(టి), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): సబ్సిడీ బియ్యం, గంజాయి, తదితర అక్రమ రవాణా చేస్తే వారిపై పీడీ యాక్టు కేసు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు హెచ్చరించారు. సిర్పూరు(టి) పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడారు. మంగళవారం ఉదయం కాగజ్‌నగర్‌కు చెందిన మూడు వ్యాన్లలో మహారాష్ట్రకు తరలిస్తున్న సబ్సిడీ బియ్యం 208 క్వింటాళ్ల(రూ.7లక్షలు విలువ) పట్టుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు బియ్యాన్ని, వాహనాలు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. సిర్పూరు నియోజకవర్గంలోని సబ్సిడీ బియ్యాన్ని కొనుగోలు చేసి మహారాష్ట్రకు సిర్పూరు(టి) అంతరాష్ట్ర రహదారి మీదుగా తరలిస్తున్నట్టు తెలిపారు. ఈ బియ్యాన్ని తాము మాటు వేసి పట్టుకున్నామని చెప్పారు. మూడు వ్యాన్లను స్వాధీనం చేసుకున్నట్టు వివరించారు. రేషన్ బియ్యం సంచులపై తెలంగాణ రాష్ట్ర లోగో ఉందని, సంబంధిత రేషన్ దుకాణం నుంచి డంప్ చేసినట్టు కొంత మంది విలేకరులు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంలో కూడా సమగ్ర విచారణ చేస్తామని ప్రకటించారు. ఈ నెల 27న నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం కుమరం భీం జిల్లాలో ఆరె చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎన్నికలు సజావుగా జరిగేలా తగిన చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. రేషన్ బియ్యం పట్టుకున్న ఎస్సై కమలాకర్‌తో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లను ఎస్పీ అభినందించి నగదు రివార్డు ప్రకటించారు. సమావేశంలో కౌటాల సిఐ ముత్యం రమేష్, సిర్పూరు (టి) ఎస్సై కమలాకర్, ఏఎస్సై రాములు సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులు స్వాధీనం చేసుకున్న 208 క్వింటాళ్ల రేషన్ బియ్యం

జాతర ఏర్పాట్ల పరిశీలన



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్సై సందీప్ తదితరులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పెద్దవాగు సమీపంలో బుధవారం నుంచి నిర్వహించే మినీ సమ్మక్క, సారాలమ్మ జాతర ఏర్పాట్లను మంగళవారం ఎస్సై సందీప్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాలపై జాతర కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేశ్‌తో చర్చించారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మహాదేవుడి ఉత్సవాలు

సిర్పూర్(యు), ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో బుధవారం నుంచి మహాదేవుడి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఆత్రం వంశీయులు గోండు రాజుల కాలం నుంచి మహాదేవుడికి పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. సిర్పూర్(యు) ప్రాంతాన్ని పాలించిన గోండు రాజులు ఆత్రం వంశానికి చెందిన గంగాయ్ బీర్షాజాకై గోవింద్ రావు సిర్పూర్(యు)లో మహాదేవ్ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని చెబుతారు. ఉత్సవాలకు ఉమ్మడి జిల్లాతోపాటు మహారాష్ట్ర నుంచి ఆదివాసీలతో పాటు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ సందర్భంగా దైవ చింతనం, కీర్తనలు, ఆటల పోటీలు ఆలయ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేస్తారు. గోండులు మహాదేవుడినని తమ ఇష్టదైవంగా కొలుస్తారు. బుధవారం ప్రారంభమయ్యే మహాదేవుడి ఉత్సవాలను శ్రీరావ్ రాజ ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఉత్సవాల్లో భాగంగా నెల 20న వాలీబాల్ పోటీలు ఉంటాయని ఆలయ కమిటీ చైర్మన్ ఆత్రం దౌలత్‌రావు చెప్పారు. కబడ్డీ పోటీలు ఈ నెల 23 తేదీ నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు.



ముస్తాబవుతున్న మహాదేవుడి ఆలయం

కుష్టు వ్యాధిపై అవగాహన

వాంకిడి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని ఖమన, ఖిరిడి పాఠశాల ల్లో మంగళవారం వైద్యసిబ్బంది విద్యార్థులకు కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాధి లక్షణాలను విద్యార్థులకు వివరించారు. చర్మంపై రాగి, గోధుమ రంగులో మచ్చలు ఉంది. స్పర్శ లేకుండ ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు చేయించుకోవాలన్నారు. కుష్టు వ్యాధికి వైద్యశాలలో మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. వ్యాధి లక్షణాలు ఉన్న వారు వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమలో హెచ్‌ఈవో రవిదాస్, ఎంఎల్‌హెచ్‌పి సౌమ్య, ఏఎన్ఎం కృష్ణకుమారి, అశావర్కర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

భీమారం, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బూరుగుపల్లి, పోతనపల్లి గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్, టాస్క్‌ఫోర్స్, భీమారం పోలీసులు దాడులు నిర్వహించారు. బూరుగుపల్లికి చెందిన ధరవత్ రాములు, పోతనపల్లికి చెందిన జర్పుల స్వరూప ఇళ్లలో రెండు లీటర్ల చొప్పున గుడుంబా లభించిందని, 10 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశామని ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ అక్బర్, మంచిర్యాల టాస్క్‌ఫోర్స్ సీఐ సమ్మయ్య తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. భీమారం ఎస్ఐ శ్వేత, ఎక్సైజ్ ఎస్ఐలు మనీషా రాథోడ్, శంకర్, సిబ్బంది రాజేంద్రప్రసాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏడాదిలోనే గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ

వాంకిడి, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలోనే మండలంలో కోటి 90 లక్షలు వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ అన్నారు. మండల కేంద్రంలోని లక్ష్మీనగర్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల్లో గ్రామాల్లో కనీసం రోడ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కోటి 90 లక్షల నిధులతో రోడ్లు వేసి ప్రభుత్వం ప్రజలకు రవాణ సదుపాయం కల్పించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాలు చేపడితే తామే చేశామని కొంత మంది టీఆర్ఎస్ నాయకులు చెప్పుకోవడం సరైంది కాదన్నారు. మంత్రి సీతక్క, డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ అధ్వర్యంలో అభివృద్ధికి నిధులు విడుదలకోసం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, నాయకులు మండేకర్ అనిల్, జైరాం, శివాజీ, యుగంత్, బాలాజీ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలను ఐక్యం చేయడం అభినందనీయం

బెజ్జూరు, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీలను బాబా తిల్కామాంఝీ ఐక్యం చేయడం అభినందనీయమని ఆదివాసీ సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో మంగళవారం ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో బాబా తిల్కామాంఝీ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఆయుధాలు చేపట్టిన వనవీరుడు తిల్కామాంఝీ అన్నారు. ఆదివాసీలతో సాయుధ సమూహాన్ని ఏర్పాటు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మండల సర్‌మెడి కొడ్ప శంకర్, నాయకులు అమృత, మానేపల్లి మల్లేష్, దేవాజి, ధర్మయ్య, నీలయ్య, శ్యాంసుందర్, విజయ్. నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి) పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి గమానియల్ అన్నారు. పట్టణంలోని జన్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో టీ-శాట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి విద్యార్థులకు విషయ నిపుణులు ప్రేరణ, మార్గదర్శకత్వంపై మంగళవారం అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యశాఖ సెక్రటరీ యోగితా రాణా, డైరక్టర్ నరసింహారెడ్డి, విషయ నిపుణులు, సైకాలజిస్టులు పాలొల్గన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల నుంచి వివిధ మాధ్యమాల ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయులు వీక్షించారు. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, దేవాజీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈవో గమానియల్

చెత్త నుంచి సేంద్రియ ఎరువులు


- కాగజ్‌నగర్ డంప్ యార్డులో 'బయో మైనింగ్' ద్వారా చెత్త శుద్ధి

కాగజ్‌నగర్‌లో చెత్త నుంచి సేంద్రియ ఎరువుల తయారీకి అడుగులు పడుతున్నాయి. చెత్తను బయో మైనింగ్ ద్వారా శుద్ధి చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ వ్యర్థాలు వివిధ దశల్లో శుద్ధి అయ్యాక చివరగా వచ్చే బయో ఎర్త్‌ను జీవఎరువుగా వినియోగించేందుకు కాగజ్‌నగర్ మున్సిపల్ అధికార యంత్రాంగం సిద్ధం చేస్తోంది.



కన్వేయర్ బెల్టుపై వేస్తున్న చెత్త

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 11 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్‌లో చెత్త సమస్య పరిష్కారానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. చెత్తను తగులబెట్టడం, భూగర్భంలో పాతిపెట్టడం వంటి పద్ధలు పర్యావరణానికి హానీ చేస్తుండడంతో రెండేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీలలో బయో మైనింగ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ విధానంలో చెత్తను రీసైకిల్ చేయగల పదార్థాలను వేరు చేసి, మిగిలిన వ్యర్థాలను బయో ఫెర్టిలైజర్ ఎరువుగా వినియోగిస్తున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని కోసిని సమీపంలోని డంప్ యార్డులో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం బయో మైనింగ్ ప్రాజెక్టుకు కోటి రూపాయలతో టెండరు పిలిచి పనులను ప్రారంభించింది. ఈ ప్రాజెక్టు నిర్వహణ, పర్యవేక్షణ పబ్లిక్ హెల్త్ శాఖ, పురపాలక శాఖ అధికారులు ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి.



డంప్ యార్డులో ఏర్పాటు చేసిన బయో మైనింగ్ ప్రాజెక్టు బోర్డు

చెత్త పేరుకుపోకుండా చర్యలు..



కాగజ్‌నగర్‌లో చెత్త నిల్వలు పేరుకుపో కుండా చర్యలు తీసుకుంటున్నాం. డంప్ యార్డులో ఏర్పాటు చేసిన బయో మైనింగ్ ప్రాజెక్టులో ఇప్పటి వరకు 1,700 టన్నుల చెత్త ద్వారా బయో ఎర్త్ తీశాం.

\- అంజయ్య, మున్సిపల్ కమిషనర్

వార్డుల నుంచి సేకరణ..

పట్టణంలోని 30 వార్డుల్లో గృహాల నుంచి తీసుకెళ్లిన చెత్తాచెదారం, హోటళ్లు, ఫంక్షన్ హాళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలు కాగజ్‌నగర్‌లో డంప్ యార్డుకు తరలిస్తున్నారు. గుట్టళ్ల చెత్తాచెదారం పేరుకుపోవడంతో దీన్ని బయో ఎర్త్ తయారీకి చర్యలు తుసుకుంటున్నారు. డంపింగ్ యార్డులో 3,400 టన్నుల చెత్త పేరుకుపోయింది. ఈ చెత్తను శుద్ధి చేసేందుకు చర్యలు చేపడుతన్నారు. బయో మైనింగ్ ప్రాజెక్టులో ప్రధానంగా చెత్తను మూడు భాగాలుగా వేరే చేసేందుకు యంత్రాలను ద్వారా ఉపయోగిస్తున్నారు. ఎక్స్‌కావేట ర్ ద్వారా చెత్తను కన్వెయిర్ బెల్టు ద్వారా రోటర్‌లోకి పంపిస్తారు. ఇక్కడే మూడు విభాగాలుగా జల్లెడ ద్వారా వేరే చేస్తారు. చెత్తతో ఉండే సన్నని మట్టిని ఒక వైపు, మరో వైపు ప్లాస్టిక్ పేపర్లు, సంచులు, ఇతరాత్ర కూడా స్టోరేజీ అవుతాయి. రాళ్లు, బండలు కింద పడి పోతాయి. సన్నని మట్టిక్ పలురకాల సేంద్రియ రసాయనాలు ఉండడంతో వీటిని వివిధ పంట పొలాల్లో వినియోగిస్తున్నారు. పంట దిగుబడి అధి కంగా వచ్చే అవకాశాలున్నాయి.స్టోరేజీ చేసిన ప్లాస్టిక్ సైతం ఫ్యాక్టరీలకు అమ్మకాలు చేపట్టి రీ సైకిల్ చేయనున్నారు. ఇప్పటి వరకు కాగజ్‌నగర్‌లో 1,700 టన్నుల చెత్తను శుద్ధి చేశారు. మిగితా చెత్తను కూడా మరో రెండు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు.